


మే—13

"స్వప్న జగత్తులో విహరించడం చాలించు మహీ! వాస్తవిక ప్రపంచంలోనికి తరచి చూడు. తాజమహల్ సౌందర్యాన్ని ఆస్వాదించడం చాలించి మనవూరి వెలుపలి పూరిపాకల్ని అవలోకించు, వూహలు చెరిగిపోతాయి. అనుభవాలే నిలుస్తాయి." రావుగారు ఉత్తరంలో వ్రాశారు. నాకు చిరాకేసింది. రోజంతా కలలుకంటూ కూర్చుంటానని ఆయన అనుకుంటారు. జవాబు వ్రాశాను.

ఇవాళ మా ఆఫీసులో కొత్తగా చేరిన గుమాస్తా, ఒకప్పుడు మా ఆఫీసరుగారి భార్య క్లాసుమేటు అట. అప్పుడే ఎలా తెలిసిందో గాని మా ఆఫీసుపక్షిగాళ్ళంతా ఒకటేగోడవ. ఆడవాళ్ళపై సామెతలు పేర్చారుగానీ ఈ మగాళ్ళు వాళ్ళకంటే అధ్వాన్నమయిపోయారు. ఆఫీసుపని చెయ్యటానికి ఏడుస్తారు గానీ అభాండాలు వేసే కార్యక్రమాలు అర నిముషం ఆలస్యం లేకుండా అమలు జరిపేస్తారు. ఈ జబ్బు తాలూకు లక్షణాలు నాకూ అంటుకున్నాయేమో! మరేమోగానీ, సాయంత్రం దీని గురించి ఆలోచించుకుంటూ కాఫీపొడి, హార్లిక్సు బాటిలూ కొనడం మరిచిపోయాను. అమ్మ ద్వారం దగ్గరే రెండు, ఆ తర్వాత కాఫీఇస్తూ నాలుగూ వాట్లు పెట్టింది. అన్నట్టు హార్లిక్సు బాటిల్సు దొరకడంలేదు. బాబుగాడికి రెండు రూపాయలు ఎక్కువిస్తే ఎక్కడన్నా తెచ్చి పెడ్తాడు. కానీ బ్లాక్ మార్కెటీర్సును ప్రోత్సహించడం..... అమ్మకోసం తప్పదు మరి.

మే—15.

ఆఫీసునుండి యింటికి వచ్చేటప్పటికి సత్య ఎదురుచూస్తూ కూర్చొనివుంది. పిక్చర్‌కు పోదాం రమ్మని బలవంతం. ఖాళీపర్సు చూపించాను. సగం నెల గడవకముందే ఎన్. బి. (నిల్ బాలెన్సు) ఏమిటి? అంది. రమపెళ్ళికి రింగ్ పంపిన విషయం గుర్తుచేశాను. 'నా దగ్గరవుందిలే రా' అంది. ఫ్రెండ్స్ నెత్తిన ఆముదం రుద్ది సినిమాలకి, హోటళ్ళకి వెళ్ళడమంటే రావుగారికి చిరాకు. 'ఫ్రీ' అంటే సరువు కై గొట్టే 'పోర్' అంటారు. కానీ సత్య వదలదని వెళ్ళాను. హాలువరకూ హేపీ మూడ్. కానీ లీలను చూశాక మనసంతా పాడయిపోయింది. లీల గురించి యేం వ్రాసుకోను?

లీల పి. యు. సి.లో నా క్లాస్‌మేట్. మంచికి కొలబద్ద ఏది? దేనితో కొలిచి మంచి చెడ్డలు నిర్ణయిస్తారోగాని మొత్తానికి లోకానికి చెడ్డది. నా మట్టుకు నాకు మాత్రం మంచిదే! చదువుకొనే రోజుల్లో తనకి మగాళ్ళంటే కిట్టేదికాదు. ఆ తర్వాత ఎవరో పేద కుర్రాడిని ప్రేమించింది. హృదయంలో నిం కొని ఆరాధించింది. అందుకే లక్ష రూపాయల ఆస్తి వస్తుందని తెలిసి అతని పెళ్ళి మరొకరితో జరగడానికి అతన్ని ఒప్పించి తన ప్రేమను త్యాగం చేసింది. పెళ్ళయ్యాక అతనిభార్య అవిటిదని తెలియడంతో అతను తిరిగి తన ప్రేమను, శరీరాన్ని కోరినప్పుడు కాదనకుండా అర్పించింది. ఆ తర్వాత అంతా కల్లోలం. ఇటు తనను తనవారం

# కేన్సర్


ఇక ఆశ లేదని డాక్టర్లు నిస్పృహ చెందిన కేన్సర్ వ్యాధి పీడితులు తమ స్థితిని విపులంగా విశాఖజిల్లా మెంటాడాలో మెడికల్ ఆఫీసర్‌గా ఉన్న డా॥ కే. సుధాకర్‌గారికి తెలియజేయండి.

డా॥ సుధాకర్ జరిపిన తీవ్రపరిశోధనల ఫలితంగా తయారైన ఒక ఔషధంతో బాగా ముదిరిన కేన్సరు రోగులకు కూడా బాధ, వాపు తదితర లక్షణములు తగ్గడమేకాక నిండు ఆరోగ్యం ఆయుర్దాయం లభించాయి.

**N. Veeresalingam,**
కార్యదర్శి
కేన్సర్ సేవా సంఘం, మెంటాడా.

# చేతి గడియారం

రు 6/- లకు మాత్రమే



5 జ్యూయల్స్‌గల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు. 6/- లకే మా చెయిన్ పద్ధతి స్కీముద్వారా పొందండి. పోస్టేజి రు 1.15 అదనం.
[illegible] హనుమాన్ సెంట్ వ్యాపారాభివృద్ధికై యీస్కీము ప్రవేశపెట్టబడింది. [illegible] వారికి డబ్బు వాపసు చేయబడును.

**SWISS WATCH TRADING CO.**
**P.B 97 (APT) Jullundur City**

### 3 నెలలు ఉచిత బహుమతి



స్త్రీలకు అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ సిల్కు చీరలు సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలతోను రంగులతోను యీ బొమ్మలో చూపినట్లు మావద్ద గలవు. పెద్ద సైజులో మాత్రమే లభించును. 1 చీరకు రు. 11లు; 2కి రు. 20లు; 3 కి రు. 28లు; 4కి రు. 36/- రెండు లేక అంతకు పై చీరలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు కార్డు ద్వారా పంపెదము.

**ARVIND AGENCIES (APW-22)**
P. B. 1408. Delhi-6.


# ఇదీ ప్రపంచం

మెడలో వేలాడ్డం చూశాను. కళ్యాణి పిచ్చి దయిందనిపించింది. కొంత అంతా తెలిసి పూరు కొనడంలో పెద్ద త్యాగం చేసిందనుకోను. ఇదొక రకమైన స్వార్థం. పాటి స్త్రీ పతనానికి దోహదం చేసే బలహీనత.

ఇంకా విచిత్రం ఏమిటంటే ఒకప్పుడు గుసగుసలాడిన ఆఫీసు స్టాఫ్ ఇప్పుడు రఘు వెనక బాబు తగిలించి రఘుబాబుగారి అనుగ్రహం కోసం కాఫీలు, టిఫిన్లూ, సిగరెట్లు, సినిమా ఖర్చులు నైవేద్యం సమర్పిస్తున్నారు. కళ్యాణి గురించే ఎక్కువ బాధగా వుంది. రఘు రాక పూర్వం ఆఫీసులో ఒక రిద్దరు ఆమె అనుగ్రహం కోసం తాపత్రయపడినా అణిచే వుంచింది. కానీ రఘురాక కాలేజీ స్మృతులు రేపిందో, లేక లోకం వేసిన 'నింద' 'నిజం' కావాలని పగ బట్టిందో కాని తిరగ పడింది. ఆమె పతనవిహీన అయ్యిందా? సత్యకు చెబితే వాళ్ళంతా 'చరిత్రహీనులు' అంది పెద్ద బెంగాలీ కవిలా......

మే 24.

ఇవాళ అన్నీ చెడువార్తలే విన్నాను. పెద్ద క్కయ్య గారి అబ్బాయికి మశూచి అట. మా అత్తగారి చిన్న తోడికోడలు అచ్చమాంబ విషం మింగి చచ్చిపోయిందిట. కారణం "భర్త ఎదిగి వచ్చిన పిల్లలకి పెళ్ళిళ్ళన్నా చెయ్యకుండా చెడు తిరుగుళ్ళు తిరగడం."

ఆమె అలా చెయ్యడం తప్పు తెలివి తక్కువ అంటుంది సత్య. కానీ నాకు కొంతవరకూ మేలే అనిపిస్తోంది. ఇప్పుడయినా అతడు తెలివి తెచ్చుకొని కుటుంబ విషయాలు పట్టించు కుంటాడేమో! ఎలాగూ పిల్లల భారం తెలిసి వస్తుంది కదా! ఇలా అంటే సత్య అంది: "నీవి పరస్పర విరుద్ధ భావాలు సుమీ! సీత విషయంలో ఎంత పతితగా నయినా బతికి వారిని పోషించాలంటావు. అచ్చమాంబగారు చచ్చిపోవడమే మంచిదంటావు." అవును మరి. సీత భర్త అవిటి. పిల్లలు చిన్నాళ్ళు. కష్టపడి సంపాదించే దిక్కులేదు. ఇంక అచ్చమాంబ గారు: అనుభవించాల్సిన సుఖాలేమీ లేవు. పిల్లలంతా పెళ్ళీడువాళ్ళు. నెరవేర్చవలసిన బాధ్యతలున్నా తనవలన జరిగేవి కావు. తను లేకపోతే తన పిల్లల భవిష్యత్తు చక్కబడుతుందనే ఆశవుంటే యే స్త్రీ అయినా ఆ మాత్రం త్యాగం చేసి తీరుతుంది. ఏమయినా ఈమె చావు భర్తకు కనువిప్పు కలిగిస్తుందనే నా పూర్తి నమ్మకం.

ఈ ఆలోచనలతో ఇవాళ జ్వరం తెచ్చుకున్నాను.

మే 26.

మా అత్తవారు ఉత్తరం వ్రాయించారు. ఉద్యోగం మాని రావలసిందిని. తనను నలుగురూ నాలుగు మాటలూ అంటుంటే తల తీసి ప్రక్కన పెట్టినట్టు వుందట. మా అబ్బాయి రీసెర్చి పూర్తయే వరకూ చేస్తానంటే అంగీకరించాను గాని, వాడు అమెరికాలో ఇంకా రెండేళ్ళు వుంటే, నువ్వు నీ అమ్మగారింట్లో వుంటూ ఉద్యోగం వెలగ బెడతానంటే నేను ఒప్పుకొనేది లేదు. త్వరలో రిజైన్ చేసి రావలసిందని సారాంశం.

ఆ అనే నలుగురూ ఎవరు? ఎందుకు అంటున్నారు? చదువుకోవడం, ఉద్యోగం చెయ్యడం పెద్ద ఆశ్చర్యం కాదు. కానీ ఇంకా అనుకొనే రీతిలోనే వుంది ప్రపంచం. రావుగారు అమెరికాలో వుంటే నేను గోళ్ళు గిల్లుకుంటూ అత్తవారింట్లోనే కూర్చుంటే..... అప్పుడిక ఎవరూ ఏమీ అనుకోరు. అనరు. కాలం గడవక ఉద్యోగం చేస్తే నలుగురూ నాలుగు మాటలు..... ఆరుగురూ ఆరు మాటలు...... ఛీ.... పాడు ప్రపంచం..... మగవాడు ఉద్యోగం దొరక్క ఇంట్లో కూర్చుంటే చేతకాని వాడని గుసగుసలు. ఆడది ఉద్యోగం చేస్తే చక్రాలు తిప్పేస్తోందని నిందలు. ఆలుమగలిద్దరూ ఉద్యోగాలు చేస్తే సంపాదించేసుకుంటున్నారని యీడుపులు.

ఉద్యోగ విషయంలో నిర్ణయం రావుగారికి వ్రాసి కనుక్కోవాలి.

మే 30.

ఏమిటీ మలుపులు? రఘుకి కళ్యాణికి గొడవ రేగింది. మా ఆఫీసు వాళ్ళకి కడుపునిండా కలహభోజనం. నోటినిండా తాంబూలం, కాస్టియరు కామేశ్వరరావు నారదుడు. టైపిస్టు దుర్గుణ (సుగుణ) సూర్పణఖ. కామేశం ప్రోద్బలంతో సుగుణ వెళ్ళి రఘు తనను పిక్చర్‌కు రమ్మన్నాడని చెప్పిందట. కళ్యాణి కాళి అయింది. బుజువు కోసం సుగుణతో కలసి షో టైముకి హాలు దగ్గరికి వెళ్ళింది. కామేశ్వరరావు బలవంతంగా రఘుని హాలు దగ్గరికి లాక్కొచ్చి నిలబెట్టి ప్రక్కకు తప్పుకున్నాడట. కళ్యాణిని వదిలి సుగుణ అతని దగ్గరికి వెళ్ళింది. ఏమీ తెలియని రఘు సుగుణతో నవ్వుతూ మాట్లాడాడు. ఇంకేముంది? అనుమాన బీజాలు మొలకెత్తాయి.

అసలు కళ్యాణి తత్వం ఏమిటి? రఘు తాళి కట్టిన భర్త కాదుగా! అతని భార్య ఎదురుగా తామిద్దరూ తిరిగినప్పుడు శాంతికులేని బాధ అతను మరొక స్త్రీతో సినిమా కెళ్తే తప్పేమిటి?

ఇందులో కామేశానికి లాభించేది లేదు. సుగుణకు కామేశం ఇచ్చే డబ్బు, ప్రపంచం ఇచ్చే చెడ్డ పేరు తప్ప మరేం రాదు. కానీ దీని పర్యవసానం కళ్యాణిపై తీవ్ర ప్రభావాన్ని చూపవచ్చు.

రావు గారన్నట్టు వాస్తవిక ప్రపంచంలోకి తరచి చూస్తే ఆశ్చర్యం అసహ్యం తప్ప ఏముంది?

జూన్ 2.

లీల కన్పించింది. దని కొడుకును కాన్వెంటులో చేర్పించిందట. తను మిలటరీ నర్సింగ్‌కు వెళ్ళిపోతుంది. దని కళ్ళలో అనిర్వచనీయమైన కాంతి. ముఖంలో వెలుగుతున్న ప్రశాంతి. దని త్యాగం, తత్వం అరుదైనవి. వెళ్తూ అంది. "గుడ్ బై మహీ! బాబు విషయంలో ఎడబాటు బాధే అయినా నాకి మార్గమే ఉత్తమంగా కన్పించు తోంది. బాబుని అంటిపెట్టుకొని పెంచి సంఘంలో వాడిని చిన్నబుచ్చడం కంటే వాడిని సరియైన

సోషణలో వుంచి దూరంగా ప్రజాసేవ, దేశసేవ చేయడమే సక్రమంగా తోచింది. అందుకే వెళ్లి పోతున్నాను. నా బాబు నేను లేకపోయినా కాన్వెంటు వాతావరణంలో సరియైన శిక్షణలోనే పెరుగు తాడన్న నమ్మకం నాకుంది. మహీ! శ్రమ అనుకో కుండా అప్పుడప్పుడూ మా ప్రభును చూస్తుండు.' అంది నా కన్నీళ్ళు తుడుస్తూ. "విత్ ప్లజర్" అన్నాను తలూపి. అది నా నుదుటిపై సున్నితంగా ముద్దుపెట్టుకొంటూ అంది. "పూర్‌గర్ల్! ప్రపం చాన్ని ఇంకా తరిచి చూడవోయ్! హృదయం గట్టి పడుతుంది."

అది వెళ్ళిపోతుంటే అనిపించింది. 'అర్థం లేని త్యాగాలు చెయ్యకుండా అతన్ని పెళ్ళాడి, పుష్పంతలోనే తృప్తి పడివుంటే ఈనాడు పథ విహీనయై పారిపోవాల్సిన గతి పట్టేది కాదని.

లీల విషయం సత్యకు చెప్పాను. 'పాపం!' అని వూరుకొంది. ఆమె గురించి నాతో వాదించదు సత్య. లీల మంచిదని ఎక్కడ తన చేత వప్పించేస్తానేమో నని ఆమె భయం. "పాత చింతకాయ పచ్చడి" అన్నాను కసిగా. "నీ కిష్టమే కదా! తినేసెయ్!" అంది నవ్వుతూ. నాకు చిరాకేసింది. లీల మంచి తనం వప్పుకుంటే వీళ్ళకు చిన్నతనం ఏమిటో....

జూన్ 4.

రావుగారు సమాధానం వ్రాశారు. "ఉద్యోగ విషయంలో నీ నిర్ణయమే నా నిర్ణయం. నువ్వేం చేసినా ఆలోచించి చేస్తావన్న నమ్మకం నాకుంది. ఎవరేమన్నా బాధ పడవద్దని తొంబై తొమ్మిదో సారి నీకు వ్రాయడం." ఈ సమాధానం నన్ను తృప్తి పరచింది. కాని నే నింకా ఏ నిర్ణయానికీ రాలేదు.

అమ్మ ఉత్తరం చూసి అడిగింది. "మీ ఆయన ఎప్పుడు వస్తాడే?" నాకు నవ్వొచ్చింది. 'రెండ్రో జుల్లో' అన్నాను. "నిజమేనటే!" అంది. "అదేలే "రెండేళ్ళు." అన్నాను స్నానానికి పోతూ. "ఇదో పిచ్చిది." అనుకోడం విన్నాను.

సాయంత్రం సత్య 'నా డైరీలో ఒక పేజీ' చదివిందట. "మహీ! అప్పుడప్పుడూ పిచ్చివ్రాతల వ్రాస్తావని తెల్సుగానీ, డైరీలో కూడా అలాగే రాస్తావనుకో లేదు. నీ గురించి వ్రాసుకోవాల్సింది పోయి ఇతరులు— వాళ్ళ తత్వాలు వ్రాస్తావేమిటి?" అని అడిగింది. "ఇతరులు గురించి నా అభిప్రాయాలు నన్ను గూర్చి వ్రాసుకొనడమే కదా! నా చుట్టూ జరిగే విషయాలు నా ఆలోచనలను ఎలా త్రిప్పు తుందో, నాలో ఎలాంటి భావాలను కలిగిస్తుందో వ్రాస్తాను. పాలవెల్లి రంగుల్లో వూహించడం మాని చీకటి ప్రపంచాన్ని చీల్చుకు చూడ్డానికి ప్రయత్నిస్తాను. నాకు తెలిసింది, మనసుక తోచింది. సమీక్షించి వ్రాసుకొని తృప్తి పడతాను. ఏమీ చెయ్యలేను సత్యా! ఇది ఆగని ప్రపంచ చక్రం. అందులో బలవంతంగా తిరిగే రేఖలం మనమంతా." అన్నాను.

సత్య తేరపార చూసింది. సున్నితంగా విన్నాను మహీ! నీదొక వింత మనస్తత్వం.' అంది. నిజమే కాబోలు మరి—

జూన్ 10.

జీవితంలో మొదటిసారిగా ఎన్నడూ కలుగ నంత వేదన అనుభవించాను. కారణం సీత... కళ్యాణిల శిథిల జీవితాలు.

కళ్యాణి రఘువీధి కసితో శేషుతో స్నేహం కలిపింది. ఆమె భర్త సీతారాంగారు ఆత్మహత్య చేసుకున్నారు. తను బ్రతికి వున్నట్టయితే అడ్డు అని. తర్వాత తగిన వాడిని ఎవరినయినా పెళ్ళాడి సుఖించమని ఉత్తరం వ్రాసి పెట్టారట. పిల్ల లెవరూ లేరుగనుక రెండు లక్షల ఆస్తి, ఇన్సూ రెన్సు, ప్రావిడెంట్ ఫండ్ అంతా మొత్తం ఆమె పేరనే వ్రాసేశారుట. కానీ ఏం లాభం? ఆ ఉత్తరాన్ని చదవగానే పిచ్చిగా నవ్వి, కేకలు పెట్టి స్పృహతప్పిన కళ్యాణికి ఇంకా తెలివి రాలేదు. మెంటల్ షాక్! కళ్యాణి దుర్బల హృదయ. రఘు వీధి అనుమానంతో శేషు వైపు తిరిగింది. భర్త అవమానం భరించలేక ఆత్మహత్య చేసు కుంటే మతి చెడి పిచ్చి దయింది. ఇలాంటి స్త్రీ లెందరో? ......

సీత! దని మొగుడు నారాయణ మళ్ళా చావ బాదాడట. అది విసిగి నూతిలో పడి చచ్చిపోయింది. ఇది వాడికి భరించలేనంత శిక్ష. ఇప్పుడు పిల్ల లతో సహా దిక్కులేని వాడయ్యాడు. వాళ్ళ గోల చూడలేక పోయాను. వీధిలో వాళ్ళంతా తిట్టారు. మంచి నీట బావిలో పడి చచ్చి నీళ్ళు త్రాగకుండా చేసిందని. ఆ క్షణంలో భగవంతుడ్ని తల్చుకొంటే అసహ్య మేసింది. మనుష్యుల నిలా సృష్టించి నందుకు ....... సీతలాంటి స్త్రీ లెందరో!

భర్త, పిల్లలకోసం శరీరాన్ని ప్రాణాన్ని ధార పోసిన పేద సీత.....నీతికోసం నిలబడి పతితగా పిలువబడ్డ చదువుకొన్న లీల.... ప్రపంచాన్ని ఎదిరించి ఆ గాడిలో పడి నలిగి పోయిన కళ్యాణి...... బాధ్యత తెలుగని భర్తతో వేగలేక ఆత్మహత్య చేసుకున్న అచ్చమాంబ....... డబ్బుకోసం భర్త ఎలా తిరిగినా ప్రోత్సహించిన శాంత.... అసహ్యించు కొనే అమ్మ..... బాధపడే నేను.... తటస్థంగా వూరుకొనే సత్య.... అంతా స్త్రీలే! కానీ..... ఎంతో వ్యత్యాసం.

ఆఫీసుకు వెళ్తే కళ్యాణి విషాదగాథ ఆఫీసు మెంబర్ల నోటి వెంట బుర్రకథలా విన్పిస్తోంది. ఇంటికొస్తే ఎదురుగా సీత పాకలో పిల్లల ఏడు పులు నారాయణ మూలుగులు. అబ్బ! ప్రపంచం లోకి చూడలేక కళ్ళు బరువెక్కుతున్నాయి.

ఈ రోజే రావుగారికి జాబు వ్రాశాను. ఉద్యో గానికి రిజైన్ చేసి అత్తగారి దగ్గరకు వెళ్ళిపో తున్నట్టు. సత్య ప్రశ్నకు సమాధానం చెప్పాను. "వాస్తవాన్ని భరించలేక పోతున్నాను సత్యా! మిథ్యలో జీవించడమే సుఖతరం. అందుకే నా ఆలో చనలను, బాధలనూ రేపే ఈ పరిసరాలను వదిలి వెళ్తున్నాను. అక్కడా ఏవో వుంటాయి. కానీ కొన్నాళ్ళ వరకూ పట్టించుకోవాల్సిన పని వుండదు. క్రొత్తకదా. నువ్వన్నట్టు నేను విరుద్ధ భావాలు కల వ్యక్తినే కావచ్చు. కానీ చూస్తూ ఆలోచించ కుండా, ఆలోచిస్తూ బాధ పడకుండా వుండలేను." కన్నీరు తుడుచుకున్నాను.

మధ్యాహ్నం లీల కొడుకు ప్రభును చూసి చాక్‌లెట్ల టిన్ ఇచ్చినస్తూ అనుకొన్నాను 'ఇదీ ప్రపంచం' అని.

